# మిడ్‌నైట్ ఛానెల్

**అలసటలో మెరుస్తున్న కళ్లతో నవ్వింది తన నుంచి పక్కకి వాలిపోయిన అతన్ని చూసి... నెమ్మదిగా లేచి మంచం అంచు మీద కూర్చుని సిగరెట్ వెలిగించాడు...**

సిగరెట్ తాగుతున్న అతన్ని అలాగే వెనకనుంచి కౌగిలించుకుంటూ చెప్పింది...

''ప్రతిసారీ కొత్తగా ఉంటుంది నీతో...''

చిన్నగా నవ్వి చెప్పాడు.

''నన్ను పొగడక్కర్లేదు కానీ విషయమేమిటో చెప్పు...?''

''ఏంలేదు... విక్టరీ మూవీస్ వాళ్ల కొత్త సినిమాలో నువ్వేనట గా హీరో...''

''అవును... మొన్ననే కన్‌ఫర్మ్ అయింది...''

''హీరోయిన్ ఎవరూ..?'' అంది మంచందిగి అతని ముందు కొచ్చి భుజాలమీద చేతులేస్తూ...

''ఇంకా అనుకోలేదు... వాళ్లిష్టం...''

''నాకీ కబుర్లు చెప్పకు... నువ్ హీరో అయిన సినిమాలో నువ్వెవరో చెపితే వాళ్లే హీరోయిన్..'' అంది నాలుకతో అతని పెదాలు రాస్తూ...

తనచేయి ఆమె నడుం కింద వేసి దగ్గరగా లాక్కుంటూ చెప్పాడు నవ్వి..

''చెప్పానుగా... ఇంకా అనుకోలేదు...''

''నేను పనికిరానా...?'' అంది మీదకి వాలిపోతూ...

''అలా అని కాదు.. మనిద్దరం కలిసి కనీసం పదిహేను సినిమాలు చేసాం... చూసి చూసి మొహం మొత్తింది జనాలకి కూడా... అయినా ఈమధ్య కాస్త లావయ్యావ్... ముందు కాస్త సన్నబడు... నెక్స్ట్ సినిమాలో తప్పకుండా నీకే ఛాన్స్ ఇస్తాను...''

సుచిత్ర మొహంలో నిరాశ కొట్టొచ్చినట్టు కనపడింది...

నెమ్మదిగా తల కిందకి వంచి అతని గుండెలపై వెంట్రుకలని తన పెదాలతో లాగుతూ అంది... ''సరే... నాకియ్యకపోయినా సరే ... ఆ సౌదామినికి మాత్రం ఇయ్యద్దు...''

''సౌదామినీ... సర్లే... దానిపేరు చెపితేనే చిరాకు నాకు...''

''పెర్ఫ్యూమ్ మార్చినట్టున్నావ్...?'' అన్నాడు ఆమె గుండెల మధ్య నించి తలెత్తి...

''అవును మరి... కుర్ర హీరోయిన్‌లు వచ్చాక నావైపు చూడటమే మానేసావ్.. కనీసం అప్పుడప్పుడైనా నీ దయ కావాలంటే కొత్త ట్రిక్కులు నేర్చుకోవాలి మరి...'' అంది- అతని జుట్టులో చెయ్యి పెట్టి చిందరవందర చేస్తూ...

''ఎంతమంది హీరోయిన్‌లు వచ్చినా సౌదామినికి ఉన్న జాణతనం వాళ్లకుంటుందా...?'' అంటూ కిందకి జరిగాడు...

''అవునుమరి... ఈ జాణతనం పక్కమీదకే తప్ప, పక్కన హీరోయిన్‌గా ఛాన్స్ ఇవ్వటానికి పనికిరాదా పాపం...'' అంది అతనికి వీలుగా కదులుతూ...

ఆ తర్వాత ఆమెకి మాటాడనియ్యలేదతను...

మరో పది నిముషాల తర్వాత పైకి లేస్తూ అన్నాడు....

''ఇప్పుడు చెప్పు... ఏంటి నీ బాధ...''

పక్కనున్న టవల్ తీసుకుని చెమట తుడుచుకుంటూ చెప్పింది...

''విక్టరీ మూవీస్ కొత్త సినిమాలో నువ్వేటగా హీరో...''

''అవును...''

# ఛాన్స్




"ఈసారైనా ఛాన్స్ ఇస్తావా... లేపోతే పాత పాటేనా..."

"ఈసారికి వదిలై... వచ్చే సినిమాలో నువ్వే..."

"ఏం ... ఈసారి ఆ సుచిత్రకి ఇస్తున్నావా...? నాకియ్యకపోయినా ఫరవాలేదు ... దానికి మాత్రం ఇవ్వద్దు..."

"ఛ... అదేం కాదు.. కథ ప్రకారం హీరోయిన్ పద్దెనిమిదేళ్ల అమ్మాయి... అందుకని... అయినా ఆ సుచిత్రలో ఇంకా ఏం మిగిలిందని ... దాని పేరెత్తితేనే చిరాకు నాకు ..."

"సరే అయితే... వచ్చేసారి మాత్రం మాట తప్పద్దు..."

"నీమీద ఒట్టు... ఏమిటి వెతుకుతున్నావ్...?"

"నా జాకెట్... గబగబా లాగి పడేయ్యటమే కానీ ఏది ఎక్కడ పడుతున్నదీ చూడవ్..."

పరీక్షగా చూసాడు శకుంతల కేసి...

ఇరవై ఏళ్లుంటాయ్.. ఇంకా ఇండస్ట్రీ పద్ధతులు అలవాటవలేదు ... కోలమొహం... చిలిపిగా ఆహ్వానిస్తున్నట్టుండే ఎర్రటి పెదాలు.. మెడకింద ఎత్తుగా భారీగా ఉన్న శరీరం నడుం దగ్గర సన్నగా అయి ఆ తర్వాత మళ్లీ విశాలంగా మారింది ... సన్నటి ఆ నడుముని కసిగా నలిపెయ్యాలనే కోరికను బలవంతాన అదిమిపెట్టుకుంటూ గొంతు సవరించుకున్నాడు...

"నాకు లోపల ఒకటి అనుకుని పైకి ఇంకోటి మాట్లాడటం తెలీదు. ఫ్రాంక్‌గా మాట్లాడటం నా అలవాటు. ముఖ్యంగా ఇలాంటి విషయాలలో..."

"...."

"నా పక్కన హీరోయిన్‌గా ఛాన్స్ ఇమ్మని నువ్ అడిగావ్... ఓసారి నాతో చేస్తే నీ మార్కెట్ పెరుగుతుంది... ఇంకా అవకాశాలొస్తాయి అవునా...?"

అవునన్నట్టు తలూపింది...

"ఓకే.. మరి నాకేంటి...?"

అతని ఉద్దేశం అర్థమైంది శకుంతలకి ... చిన్నగా నవ్వి కంటిన్యూ చేసాడు.

"నాకేం కావాలో ఈపాటికే నీకు అర్థమయి ఉంటుంది... సో ... ఆలోచించక... నా అవసరం నువ్ తీరిస్తే నీ అవసరం నేను తీరుస్తా ... ఇండస్ట్రీలో ఇలాంటివన్నీ మామూలే... ఇక్కడ అవకాశాలు వాటంతట అవి రావు... మనం సంపాదించుకోవాలి..."

లోపలికి వెళ్తూ డోర్ దగ్గర ఆగి వెనక్కి తిరిగి చెప్పాడు...

"అన్నట్టు శకుంతలా... విక్టరీ మూవీస్ సినిమా నెక్స్ట్ మంత్

-ఇనటూరి శ్రీనివాస్

సెట్స్‌కి వెళ్తోంది... వచ్చేవారం ప్రెస్‌మీట్ పెట్టి డిటెయిల్స్ ఎనౌన్స్ చేస్తారు... ఈలోగా నువ్ ఏ సంగతీ చెప్పాలి నాకు...''

✱✱✱

షాట్‌గ్యాప్‌లో మేకప్ సరిచూసుకుంటూ పక్కకి తిరిగి చూసాడు...


''నేను మీ అభిమానిని...''

''కూర్చోండి...'' అంటూ నవ్వుతూ పక్కనున్న ఛైర్ చూపించాడు...

ఇరవై అయిదేళ్లుంటాయామెకి ... చామన ఛాయలో ఉన్న శరీరం ... ఎక్కడ ఏది ఎలా ఉండాలో అలాగే పొందిగ్గా ఉన్న శరీరం ...

''మీ సినిమాలన్నీ చూసాను...'' అంది ముందుకు వంగుతూ ...

## నాకేల చింత



సంజయ్ సూరి తోడుంటే నాకేల చింత- అంటోందిట రవీనా. కల్పనా లజ్మీ చిత్రం 'దమన్' కోసం ఆ మధ్య నెల రోజులు ఏక బిగిన అస్సాంలో ఉండవలసి వచ్చింది రవీనాకి. పాపం! మొబైల్ ఫోన్ లేదు, ఇ-మెయిల్ ఫెసిలిటీ లేదు. ఫోన్ చెయ్యాలంటే కొన్ని వందల మైళ్ల దూరం వెళ్లాల్సిందేనట. అంత క్లిష్ట పరిస్థితుల్లో ఎలా కాలక్షేపం చేశావని ఎవరైనా అడిగితే పై విధంగా అంటోందిట.

అతనది పట్టించుకోకుండా ఆమె లోనెక్‌లోకి చూస్తున్నాడు...

''విజయవాడ మాది... సినిమాల్లో నటించాలని చిన్నప్పట్నించీ కోరిక నాకు... ఎక్స్‌ట్రాగా అయినా సరే... ఒక్కసారైనా తెర మీద కనపడాలని... మీరు సహాయం చేస్తే...'' అంటూ అర్థవంతంగా ఆపేసింది...

''ఇదే పనిమీద వచ్చారా...?'' అన్నాడు ఆమె నడుంకేసి చూస్తూ...

''అవును...'' అంటూ చేత్తో తలపై ముంగురులు సవరించుకుంటుంటే... డియోడ్రెంట్ స్మెల్ మత్తుగా సోకింది...

''నా గెస్ట్‌హౌస్‌లో వెయిట్ చేయండి... మనం వివరంగా మాట్లాడుకుందాం...''

''ఓకే...'' చెప్పిందామె ఏ సంకోచం లేకుండా...

పక్కనున్న తన అసిస్టెంట్‌ని పిలిచి చెప్పాడు...

''ఈవిడని గెస్ట్‌హౌస్‌కి తీసుకెళ్లు...''

✱✱✱

షూటింగ్ అవగానే అక్కడికే వచ్చాడు డైరెక్టర్...

స్నానం చేసి ఫ్రెష్‌గా ఉంది అతని అభిమాని.

తనూ ఫ్రెష్ అయి వచ్చి ఫ్రిజ్ తెరుస్తూ అడిగాడు...

''నేను డ్రింక్ చేస్తే మీకేమైనా ప్రాబ్లమా...?''

''నాటెటాల్...!'' భుజాలెగరేస్తూ చెప్పింది...

''గుడ్...''

ఓ పెగ్ పూర్తి చేసాక అడిగాడు.

''ఎలాంటి వేషాలేయాలని...?''

''చెప్పాగా సార్... ఎలాంటిదైనా ఫరవాలేదు... తెర్పై కనబడితే చాలు...''

''నా పక్కన హీరోయిన్‌గా అయితే...!''

తూలిపడబోయి ఆగింది ఆఖరి క్షణంలో...

''జోక్ చేస్తున్నారా...?''

''అయాం సీరియస్... ఫీల్డ్‌లో ఉన్న చాలా మంది హీరోయిన్లకీ ఏమీ తీసిపోరు మీరు...''

సిగ్గుపడుతూ తలవంచుకుంది..

''నా ప్రశ్నకి సమాధానం చెప్పనేలేదు...'' అన్నాడు ఖాళీగ్లాస్ మళ్లీ నింపుతూ...

''ప్రపంచంలో నాకన్నా అదృష్టవంతురాలుండరు అదే నిజమైతే ...''

''అయితే మిమ్మల్ని ప్రపంచంలో అందరికన్నా అదృష్టవంతురాలిని చెయ్యాలనే నా కోరిక... అయితే కొంతమంది బయట అందంగా ఉన్నా మేకప్ వేసాక తెర్పైన అందంగా కనపడరు... అన్నింటి కన్నా ముందు అసలు మీకు యాక్షన్ ఎంతవరకూ వచ్చునేది చూద్దాం... ఓకే...''

''ఓకే...'' ఉత్సాహంగా చెప్పింది...

''గుడ్... నా సినిమాలన్నీ చూసారా...?''

''అవును...''

''అదీ...'' అంటూ ఆగి గుర్తు తెచ్చుకుని చెప్పాడు మళ్లీ...

''ఆ... 'వర్షం రాత్రి' సినిమాలో నేనూ సుచిత్రా చేసిన డ్రీమ్ సాంగ్ గుర్తుందా...?''

''బాగా... స్విమ్మింగ్ చేస్తూ పాడే పాట అది...'' వెంటనే అంది.

''గుడ్... ఆ పాటకి మీరైతే నాతో ఎలా చేస్తారో చూద్దామా ...?'' అంటూ లేచి ఆడియో సిస్టమ్ దగ్గరకి నడిచి రాక్‌లో వెతికి ఆ క్యాసెట్ తీసి పెట్టాడు...

''మనం అవే కాస్ట్యూమ్స్ ఉపయోగిస్తే ఆ మూడ్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుందేమో...?''

ఏం చెప్పాలో అర్థం కాలేదామెకి... ఆ పాటలో సుచిత్ర వేసుకున్నది 'టూపీస్ స్విమ్ డ్రెస్...' అతను వేసుకున్నది ఒంటిపై డ్రాయర్ మాత్రమే...

వార్డ్‌రోబ్ తీసి బయటికి తీసాడా డ్రెస్... నవ్వుతూ ఆమెపైకి

విసిరి లోపలి గదిలోకి దారి చూపించాడు..

ఆమె తటపటాయిస్తూ ఇబ్బందిగా చూస్తుంటే చెప్పాడు మళ్లీ...

''ఫరవాలేదు.. ఇండస్ట్రీలో పైకి రావాలంటే మొదట వదిలేయాల్సింది సిగ్గుని...''

మరీ అయిదు నిముషాల తర్వాత...

బిగుతుగా ఉన్న టూపీస్ స్విమ్ డ్రెస్‌లో ఉన్న ఆమెని చూడగానే క్యాసెట్ స్టార్ట్ చేసాడు...

నెమ్మదిగా ఆమె దగ్గరికి చేరి ఆమె నడుము చుట్టూ చేతులేసాడు...

స్టీరియోలో వస్తున్న పాటకీ, తాము చేస్తున్న దానికీ అసలు సంబంధం లేదని తెలుస్తూనే ఉంది ఆమెకి.. అయినా అడ్డు చెప్పే ప్రయత్నం చేయలేదామె.

***

''ఓ... నువ్వా...రా...'' అన్నాడు శకుంతలని చూడగానే... డైరెక్ట్‌గా విషయానికొచ్చింది తను...

''మీరు చెప్పింది ఆలోచించాను... నా కెరీర్ కోసం మీరడిగిన దానికి ఒప్పుకోవాలని నిర్ణయించుకున్నాను...''

ఆ మాటలు చెపుతుండగా తన ఒంటిపైన చీర కిందకి లాగేసింది ... దగ్గరగా వచ్చి కుర్చీలో కూర్చున్న అతని ఎదురుగా నుంచుని బద్ధకంగా ఒళ్లు విరుచుకుంది...

తనెదురుగా... వారం రోజుల క్రితం తనకి పిచ్చెక్కించిన ఆమె సన్నని నడుము... ప్రవోకింగ్‌గా కదులుతున్న నాభి...

బిగుతుగా ఉన్న జాకెట్ అంచులకి పట్టి దగ్గరగా లాగుతూ దాని బంధనాలని తీసింది... లోపల తెల్లటి శరీరంపైన నల్లటి బ్రా ఆమె అందాలని తనలో ఇముడ్చుకోలేక అవస్థపడుతోంది...

''కమాన్...'' అంటూ చేతులు పైకెత్తుతూ అతని పైకి వంగింది....

''శకుంతలా...!'' అంటూ పైకి లేవబోయిన అతనికి ఆమె గుండెలు అడ్డు వచ్చాయి...

''మాటలతో టైమ్ వృథా చేయకండి సార్...'' అంటూ రెండు చేతులూ వెనక్కి వీపు మీదకి జరిపి అక్కడున్న ఆ ఆచ్ఛాదనని కూడా తొలగించబోతుంటే ఆపి...

''ఇప్పుడొద్దు...'' అన్నాడు.

నమ్మలేనట్టు చూసింది.

''యూ మీన్...''

అవునన్నట్టు తలూపి చెప్పాడు.

''ఇప్పుడు మూడ్‌లో లేను నేను...''

కిందపడ్డ చీర తీసుకుంటూ అంది శకుంతల నిరాశగా...

''అయితే నాకు మీ పక్క హీరోయిన్‌గా ఛాన్స్ లేనట్టేనా...?''

అనీజీగా కదులుతూ చెప్పాడు.

''డోంట్‌వర్రీ... నేనెప్పుడూ మాటపైన నిలబడతాను... నువ్ అందుకు ఒప్పుకున్నావ్. కనుక నా సినిమాలో హీరోయిన్ నువ్వే... నువ్ ఇయ్యాల్సింది నేను అడిగి తీసుకుంటాను.. త్వరలోనే...''

ఆమె చీర కట్టుకుంటుంటే, 'విక్టరీ మూవీస్' నిర్మాతకి ఫోన్ చేసి అతను లైనులోకి వచ్చాక చెప్పాడు...

''మన సినిమాలో హీరోయిన్‌గా శకుంతలని ఎనౌన్స్ చేయండి...''

ఆ తర్వాత శకుంతల వెళ్లిపోయాక తన ముందున్న టేబుల్‌ని కసిగా గుద్దుతూ గట్టిగా అరిచాడు...

''షిట్...''

వెంటనే తనని తను తమాయించుకుంటూ మళ్లీ ఫోన్‌కేసి నడిచాడు...

తన ఫ్యామిలీ డాక్టర్ లైనులోకి వచ్చాక అడిగాడు...

''డాక్టర్... అది... ఇంకా ఎన్నాళ్లు టైమ్ పడుతుంది... పూర్తిగా తగ్గటానికి...''


''......''

''అంటే కనీసం రెండు వారాలన్న మాట...''

''....''

## మహేష్‌భట్ కొత్త అవతారం

డైరెక్షన్ చేసి ఇల్లూ వళ్లూ అన్నీ కాల్చుకున్న అనుభవంతో కాబోలు మహేష్ భట్ దాని జోలికి వెళ్లకుండా ఇప్పుడు కొత్త అవతారం దాలుస్తున్నాడు. అది - నటనా రంగం. 'దిల్ పే మత్ లే యార్' సినిమాలో నటిస్తూ తన యాక్టింగ్‌తో జనాలకి ఒక జలక్ ఇవ్వాలని చూస్తున్నాడుట. ఏమవుతుందో మరి!



''యస్... ఆ మందులు రెగ్యులర్‌గా వాడుతున్నాను...''

''ఓకే... ఇక నుంచి జాగ్రత్తగా ఉంటాను.. ఆ బిచ్ నా అభిమానినని చెప్పింది... అది అలాంటిదని ఊహించలేదు...''

కసిగా ఫోన్ పెట్టేసాడు.

***

విక్టరీ మూవీస్ షూటింగ్ మొదలై రెండు వారాలయింది...

ఆరోజు షాట్‌గ్యాప్‌లో ఇద్దరూ కూర్చున్నప్పుడు చెప్పాడు...

''శకుంతలా.. ఈవేళ రాత్రి నా గెస్ట్‌హౌస్‌కి రా...''

''ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగింది...

''అదే... ఆరోజు నేను మూడ్‌లో లేనన్నాగా... అందుకు''

''అదా... సారీ... ఈరోజు నేను మూడ్‌లో లేను..'' చెప్పింది